# కిట్స్ వరంగల్‌లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) ఘనంగా ప్రారంభం

**వరంగల్, అక్టోబర్ 16, మనం న్యూస్ :** కిట్స్ వరంగల్ లో జరిగిన "మల్టీడిసిప్లినరీ ఫాస్టరింగ్ లెర్నింగ్, ప్రమోటింగ్ లెర్నర్- సెంటర్డ్ టీచింగ్ యూజింగ్ ఐసిటి క్లాస్‌రూమ్ డిస్కషన్స్" అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) ఘనంగా ప్రారంభమయ్యింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ అండ్ హ్యుమానిటీస్ (ఎం అండ్ హెచ్), కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్, సిటిఎల్, నిట్ వరంగల్ (పిఎంఎంఎంఎన్‌ఎంటిటి పథకం కింద విద్యా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయబడింది) వారితో సంయుక్తంగా మల్టీ డిసిప్లినరీ ఫాస్టరింగ్ లెర్నింగ్, ప్రమోటింగ్ లెర్నర్-సెంటర్డ్ టీచింగ్ యూజింగ్ ఐసిటి క్లాస్ రూమ్ డిస్కషన్స్" అనే అశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి)" ను వారం పాటు అక్టోబర్ 16-21 వరకు, 2023 కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో నిర్వహిస్తోంది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి సగర్వంగా తెలిపారు.




ఇట్టి కార్యక్రమమును గౌరవ అతిథి ప్రొఫెసర్ రమేష్ ఘంటా, అనుబంధ ప్రొఫెసర్ డాక్టర్ అంబేద్కర్ యూనివర్సిటీ హైదరాబాద్ వయోజన, నిరంతర విద్య కోసం స్టేట్ రిసోర్స్ సెంటర్ (ఎస్‌ఆర్‌సి) గవర్నింగ్ బాడీ చైర్మన్, ఆన్‌లైన్ మోడ్ ద్వారా పాల్గొని ప్రారంభించారు. గౌరవ అతిథి, ప్రొఫెసర్ రమేష్ ఘంటా మాట్లాడుతూ ఈఎఫ్‌డిపి యొక్క ప్రధాన లక్ష్యం ఆధునిక విద్యా రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, నేర్చుకునే ప్రక్రియలో సాంకేతికతను అనుసంధానం చేయడం చాలా అవసరమని అన్నారు. విద్యా నైపుణ్యానికి నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన కిట్స్ వరంగల్ సమాచారం, కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసిటి) ఉపయోగించి డైనమిక్, ఆకర్షణీయమైన తరగతి గది చర్చలను రూపొందించడానికి అవసరమైన నైపుణ్యాలు, వ్యూహాలతో అధ్యాపకులను శక్తివంతం చేయడానికి చొరవ తీసుకుంది అని సగర్వంగా తెలిపారు. అధ్యాపకులు చాలా నిబద్ధత అవసరమయ్యే బోధన, అభ్యాస సామగ్రి యొక్క సామర్థ్యాన్ని తప్పనిసరిగా పాటించాలి, నిష్ణాతులైన స్కిల్ట్ ఓరియెంటెడ్ సమర్థులైన టీచర్ ల ద్వారా నాణ్యమైన విద్యలో శ్రేష్ఠతను సాధించడం చాలా అవసరం అని ఆయన వ్యాఖ్యానించారు.

గౌరవ అతిథి, నిట్ వరంగల్ ఈసిఈ విభాగపు ప్రొఫెసర్, హెడ్ సిటిఎల్ ప్రొఫెసర్ టి కిషోర్ కుమార్ ప్రకారం ఎఫ్‌డిపి అర్థవంతమైన తరగతి గది చర్చలను సులభతరం చేయడానికి, వివిధ అంశాలకు అనుగుణంగా, కలుపుకొని పోవడానికి అవసరమైన సాధనాలు, సాంకేతికతలతో పాల్గొనేవారిని సన్నద్ధం చేయడానికి రూపొందించబడింది. అభ్యాస వాతావరణం విద్యార్థులకి అనుకూలంగాను, అభ్యాసకుడి-కేంద్రీకృత బోధనపై బలమైన దృష్టితో ఈ కార్యక్రమం బోధకులను మల్టీ డిసిప్లినరీ లెర్నింగ్‌ను ప్రోత్సహించడంలో ఐసిటి ని సమర్థవంతంగా ఉపయోగించుకునేలా చేయడం ద్వారా విద్య యొక్క మొత్తం నాణ్యతను మెరుగుపరచడానికి తోడ్పడుతుంది, వరంగల్ నిట్ లో సిటిఎల్ ద్వారా మొత్తం 5000 మంది అధ్యాపకులు శిక్షణ పొంది ఉన్నారు, పండిట్ మదన్ మోహన్ మాల్వియా నేషనల్ మిషన్ ఆన్ టీచర్స్ అండ్ టీచింగ్ (పిఎంఎంఎంఎన్‌ఎంటిటి) పథకం కింద 10,000 మంది అధ్యాపకులకు శిక్షణ ఇవ్వాలని మేము ప్లాన్ చేస్తున్నాము అని నొక్కి చెప్పారు. ప్రస్తుత ఇంజనీరింగ్ విద్యలో డిజైన్ బెస్ట్ ఫిట్ పాఠ్యాంశాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన కంక్లుడ్ చేశారు.

ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మికాంతా రావు, కిట్స్ వరంగల్ కోశాధికారి పి నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, కిట్స్ అడిషనల్ సెక్రెటరీ, వి సతీష్ కుమార్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ అండ్ హ్యుమానిటీస్ అధ్యాపక బృందంను అభినందించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొ కె అశోక్ రెడ్డి అధ్యక్ష ఉపన్యాసం ఇచ్చారు. ఐసిటి ద్వారా ఆధునిక టీచింగ్ లెర్నింగ్ ప్రాసెస్ (టిఎల్‌పి) ద్వారా విద్యార్థులు అత్యధికంగా లబ్ధి పొందుతున్నారు. టిఎల్‌పి లో మార్పుకు ఐసిటి ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది, ఇది సమానమైన అభ్యాస సామర్థ్యాలకు దారితీసే అభ్యాస వనరులను యాక్సెస్ చేయడంలో సముల మార్పును సృష్టిస్తుంది, నాణ్యమైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య సాధ్యమవుతుందని, దీనికి ఆధునిక ఉపకరణాలు అవసరమని ఆయన తెల్చి చెప్పారు. బేసిక్ సాంకేతిక సమాచారం, పద్ధతులు, రూపకల్పనకు విధానాలను అందించడం, నూతన సాంకేతిక ఒరవడిని సృష్టించే మెళకువలను ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ రిజిస్ట్రార్, ప్రొ ఎం కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొఫెసర్ పి రమేష్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, ఎంఅండ్ హెచ్ విభాగాధిపతి డాక్టర్ కె శివశంకర్, కో ఆర్డినేటర్లు డాక్టర్ జి మంజులతాదేవి, డాక్టర్ గ్రేస్ శాంతి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి ప్రభాకరా చారి, ఇంగ్లీష్ ఫ్యాకల్టీ డాక్టర్ డి విద్యానాథ్, డాక్టర్ అస్మతున్నీసా బేగం, ఎం లక్మా కుమారి, టి వీణారాజ్, అధ్యాపకులు, సిబ్బంది 90 కి పైగా అధ్యాపక పార్టిసిపెంట్స్ పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి స్టేషన్ ఘన్పూర్ అభ్యర్థిగా ఈర్మియా



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 16, మనం న్యూస్ :** వైయస్సార్సీపి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఇంఛార్జి సంగాల ఈర్మియ లోటస్ పాండ్ లోని వైయస్అర్సీపి కేంద్ర కార్యాలయం హైద్రాబాద్ లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధి గా వైయస్సార్సీపి అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి కి ధరకాస్తు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇర్మియా మాట్లాడుతూవైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాంతంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఒక దేవుడిగా పేరు ప్రఖ్యాతలు సాధించిన వ్యక్తి ఆ పార్టీ నుండి నేను ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడడం నాకు గర్వకారణంగా ఉందని నాకు పార్టీ అవకాశం ఇస్తే ఈ నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదిస్తే తప్పకుండా అసెంబ్లీకి వెళ్లి ఈ నియోజకవర్గ పక్షాన వస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జనగాం జిల్లా అధ్యక్షులు గౌరబోయిన సమ్మయ్య, యూత్ అధ్యక్షులు ఉరడి శ్రీనివాస్, ధర్మసాగర్ మండల అధ్యక్షులు టేకుమట్ల విష్ణు, చిలుపూరు మండల అధ్యక్షులు దార మోహన్, వేలేర్ మండల అధ్యక్షులు ఎడపెల్లి నిఖిల్, జిల్లా నాయకులు కన్నెబోయిన రాజు తదతరులు పాల్గొన్నారు.

## సోమనాథుని సందర్శన పూర్వజన్మ సుకృతం

పాలకుర్తి, అక్టోబర్ 16, మనం న్యూస్ : మహాకవి పాల్కురికి సోమనాథుని సందర్శనం తనకు పూర్వ జన్మ సుకృతం అని అభివర్ణించరు ప్రముఖ పద్యకవి, పరవస్తు చిన్నయసూరి సాహితీ సమితి అధ్యక్షుడు డాక్టర్ వైష్ణవ వెంకటరమణ మూర్తి అన్నారు. నేను వ్రాసిన పద్య కావ్యం "నాయనారుల చరిత్ర ప్రచుర్ల పూర్వ ఆశీస్సుల కోసం స్వయంభూ శ్రీ సోమేశ్వర స్వామికి పూజలు సోమవారం చేసినరు. అనంతరం వారు మాట్లాడుతూ కావ్య వ్రాతప్రతిని మహాకవి సోమనాథుని పాదాల చెంత ఉంచి ప్రణతులు చెల్లించుకున్నానని అన్నారు. సోమనాథుని భారీ విగ్రహాన్ని చూసి విస్మయానికి గురయ్యానని, కవుల జన్మస్థలాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశంసించినారు

# బిఆర్‌ఎస్‌లో గందరగోళం...

**-అయోమయంలో నాయకులు, కార్యకర్తలు..**
**-మాజీ ఎమ్మెల్సీ బాలసాని రాజీనామాతో**
**-డోలాయమానంలో పార్టీ శ్రేణులు..**
**-నాలుగైదు రోజుల్లో కార్యకర్తలతో చర్చించి భవిష్యత్తు ప్రణాళిక ప్రకటిస్తామన్న మండల పార్టీ...**
**-బాలసాని సొంత మండలంలో నిరాశ నిస్పృహలు**

వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 15, మనం న్యూస్ : ఖమ్మం మాజీ ఎమ్మెల్సీ బిఆర్ఎస్ సీనియర్ నేత బాలసాని లక్ష్మీనారాయణ ఆదివారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు లేఖను పంపారు. గత కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీలో తనకు సరైన గుర్తింపు లభించిన కారణంగానే ఆయన పార్టీని వీడినట్లు తెలుస్తోంది. బాలసాని టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన సొంత మండలం అయిన వెంకటాపురం నుగూరు లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో అయోమయం నెలకొన్నది. ఇటీవల భద్రాచలంలో జరిగిన నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి సైతం బాలసాని లక్ష్మీనారాయణనూ ఆహ్వానించకపోవడం, అంతకుముందే భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు నుండి బాలసాని ని తప్పించడంతో ఆయన బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వంపై అలకపూనారు. గతంలో టిడిపి పార్టీలోని ఎమ్మెల్సీ హెూదాలో ఉండి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు నేతృత్వంలో ఆనాడు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బాలసాని జిల్లా వ్యాప్తంగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మరో మారు బాలసానికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. ఈ ఏడాది ఆయన పదవి కాలం పూర్తి కావడంతో మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం వస్తుందని భావించిన బాలసానికి బిఆర్ఎస్ అధినాయకత్వం ఎమ్మెల్సీ పదవిని కేటాయించలేదు. దీంతో ఆనాటి నుండి కొంత అసంతృప్తిగా ఉన్న బాలసాని లక్ష్మీనారాయణ అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. రెండు నెలల క్రితం భద్రాచలం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలను కేసీఆర్ బాలసానికి అప్పగించారు. ఆ బాధ్యతలు తీసుకున్న నెల రోజుల వ్యవధిలోనే ఆ బాధ్యతల నుండి బాలసానిని తప్పించి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధు ను భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జిగా నియమించారు. ఇవన్నీ మింగుడుపడని బాలసాని గత కొంతకాలంగా నిశ్శబ్దంగా ఉండి పోయారు. రెండు నెలల క్రితం ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరే సందర్భంలోనూ బాలసాని నీ తన వెంట తీసుకు వెళ్ళేందుకు ప్రయత్నించగా ఆయన దానికి అంగీకరించలేదు. బిఆర్ఎస్ పార్టీ తనకు ఏదో ఒక పదవి ఇస్తుందని ఆశతో ఆయన ఉండిపోయారు. తన సొంత మండలం ఉన్న భద్రాచలం నియోజకవర్గం లో తన ప్రమేయం లేకుండానే సమావేశాలు నిర్వహిస్తుండడంతో ఒకింత నిరాశకు గురైన బాలసాని అవకాశం కోసం ఎదురు చూశారు. పార్టీ నిర్ణయాల పట్ల తీవ్ర అసంతృప్తికి గురైన బాలసాని ఆదివారం తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ వ్యవహారంలో గత వారం రోజులుగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు పలు దఫాలుగా బాలసానితో రహస్యంగా చర్చించినట్లు తెలిసింది. దీంతో ఎట్టకేలకు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బాలసాని ప్రకటించారు. అయితే తుమ్మల, పొంగులేటి ఆదివారం బాలసాని స్వగృహానికి వెళ్లి ఆయనతో చర్చలు జరిపారు. త్వరలోనే బాలసాని కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు ప్రచారం సాగుతోంది.

**నాయకులు, కార్యకర్తల్లో నిరుత్సాహం....**

మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఆదివారం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడంతో వెంకటాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తీవ్ర నిరుత్సాహం నెలకొన్నది. బాలసాని నాయకత్వంలోనే ఇప్పటివరకు మండలంలోని ఎక్కువ భాగం బిఆర్ఎస్ శ్రేణులు నడుస్తున్నారు. బాలసాని అకస్మాత్తు నిర్ణయంతో ఏమి చేయాలో తెలియని డోలాయమైన స్థితిలో నాయకులు, కార్యకర్తలు ఉండిపోయారు.

**బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల అత్యవసర భేటీ...**

మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ బిఆర్ఎస్ పార్టీని వేయడంతో ఆయన స్థానిక మండలమైన వెంకటాపురంలో ఆదివారం సాయంత్రం టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు అత్యవసరంగా సమావేశమయ్యారు. బాలసాని లక్ష్మీనారాయణ సోదరుడి స్వగృహంలో సమావేశమైన నేతలు భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. ఈనెల 18వ తేదీ లేదా 20 వ తేదీన భద్రాచలం టిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బహిరంగ సభ నిర్వహించే ఏర్పాట్లలో స్థానిక నాయకత్వం ఉండగా, ఆ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు ప్రస్తుతం నిర్ణయం తీసుకున్నామని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకత్వం చెబుతోంది. పార్టీ అభ్యర్థి బహిరంగ సభ అనంతరం గ్రామస్థాయి కార్యకర్తల నుండి అభిప్రాయాల సేకరించి తమ భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు, సీనియర్ నాయకుడు బాలసాని వేణు మనం ప్రతినిధికి తెలిపారు.

